## గంగపుత్ర యువక జరిపిన వేడుకలలో
# ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.నవీన్ యాదవ్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
ఆషాడం మాసము ముగింపు సందర్భంగా రహ మత్ నగర్ డివిజన్లో (జూబ్లిహిల్స్ నియోజక వర్గం) లోని బంగారు మైసమ్మ మందిరం ప్రాంతంలో ఉన్న గంగపుత్ర యువక బృందం ఆధ్వర్యంలో బోనాల పండుగ ను ఘనం గా జరిపిన తరువాత రోజు జరిపిన తొట్లఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు గంగపుత్ర యువక కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జి. సత్యనారాయణ తో పాటు కమిటీ సభ్యులు. గంగపుత్ర కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , కాంటెస్ట్ డ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి( జూబ్లిహిల్స్ నియోజక వర్గం), నవ నిర్మాణ సంస్థ ఫౌండర్ వి.నవీన్ యాదవ్ హాజరై అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు నవీన్ యాదవ్ కి అమ్మవారి కుంకుమ పెట్టి శాలువాతో ఘనం గా సన్మానించారు కమిటీ సభ్యులు జి,సత్య నారాయణ, వారి టీమ్.ఈ సందర్భం గా నవీన్ యాదవ్ మాట్లాడుతూ అందరికీ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అన్నారు ఇంత ఘనంగా ఈ తొట్టెల ఊరేగింపు కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న గంగపుత్ర యువక కమిటీ వారిని అభినందించారు ఈ కార్య క్రమం లో పోతురాజు లు,వివిధ వేషధారుల విన్యా




సాలతో రహమత్ నగర్ వీధులు భక్తి భావంతో నిండి పోయింది ఈ కార్య క్రమం రహ మత్ నగర్ హనుమాన్ మందిరం నుండి బంగారు మైసమ్మ గుడి వరకు సాగింది ప్రజలందరూ( బస్తి వాసులు) అధిక సంఖ్యలో(ముఖ్యంగా మహిళలు)ఈ కార్య క్రమం లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు యువత అధిక సంఖ్యలో పాల్గొని పోతురాజులతో కోరడ దెబ్బలు తిని ఆశీర్వాదం తీసుకున్నారు డప్పులు, బ్యాండ్‌తో పుర వీధుల గుండా ( రహ మత్ నగర్) సాగిన ఈ కార్య క్రమంలో జై బోలో బంగారు మైసమ్మ తల్లికి అని భక్తులు చేసిన ప్రార్థనలతో, నృత్యాలతో రాత్రి వరకు సాగి బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఘనంగా ముగిసింది.వచ్చిన అతిధు లందరికీ శాలువాతో ఘనంగా సన్మానించారు కమిటీ సభ్యులు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు
### - వేడుకలలో పాల్గొన్న డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, యాదగిరి గుట్ట జూలై 24 :



యాదగిరిగుట్ట లోని వైకుంఠ ద్వారం వద్ద గురువారం బి ఆర్ ఎస్ శ్రేణులు రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి ఆలేరు నుండి పాదయాత్ర గా తరలివచ్చిన కార్య కర్తలకు ఆయన ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకటయ్య పపట్ల నరహరి, గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య ,అంకం నరసింహ , ముఖ్యర్ల సతీష్ యాదవ్, మాటూరు బాలయ్య అవుల సాయి యాదవ్, కసాబు శీను ,సుక్కల ఉప్పలయ్య ,సయ్యద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిదారులకు సంక్షేమం కొరకు రాజకీయాలకతీతంగా పోరాటాలు చేస్తాం

ఏ ఎం న్యూస్, బొమ్మలరామారం మండలం :



గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన ఉపాధ్యక్షుడుగా బొమ్మలరామారం మండలం మైలారం గ్రామానికి చెందిన బుడమ శ్రీశైలం 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈనెల 22 .23 తేదీల్లో రాయగిరి లింగ బసవ గార్డెన్ లో జరిగిన జిల్లా మూడవ మహాసభలలో హాజరైన ప్రతినిధులు ఆయనని 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల దొడ్లు వేసుకున్న వృత్తిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని మేత కోసం భూములు కేటాయించాలని జీవాలకు మేత నీళ్లు వైద్యం గొర్రెలకు బీమా గొర్రెల కాపరులకు సబ్సిడీ రుణాలు ఎక్స్గ్రేషియా కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించాము తన ఎన్నికకు సహకరించిన జిల్లా రాష్ట్ర కమిటీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వృత్తిదారుల హక్కులు సంక్షేమం కొరకు ఫలితాలు వచ్చేదాకా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..


ఏ ఎం న్యూస్, యాదగిరి గుట్ట జూలై 24 :



యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో ధన్వంతరి ఆలయంలో ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ధన్వంతరి దేవుడు మా ఆరాధ్య దైవం అని అన్నారు హైదరాబాద్ కి వచ్చి చూయించుకునే టైం దొరకక ఉన్న వారి కోసం ఈ మెడికల్ క్యాంపు నిర్వహించామని తెలిపారు ఈ క్యాంపు కోఆర్డినేటర్స్ భాస్కర్ అనిల్ వివేక్ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రధాన అర్చకులు కాటూరి శ్రీనివాసచార్యులు స్థానాచార్యులు భాస్కరాచార్యులు పూజారులు డాక్టర్లు భక్తులు పాల్గొన్నారు.

## కాలబైరవ శక్తి పీఠంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు..

ఏ ఎం న్యూస్, యాదగిరి గుట్ట జూలై 24 :



యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహా కాలభైరవ శక్తి పీఠం స్వామి బోధనంద గోసేవాశ్రమంలో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కాలభైరవ స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ శ్రీ మహా కాలభైరవ శక్తి పీఠం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### - నూతన కమిటీకి సన్మానం
### - అధ్యక్షులుగా శెట్టి పవన్ యాదవ్

ఏ ఎం న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా శెట్టి పవన్ యాదవ్ గౌరవ అధ్యక్షులుగా పబ్బాల రమేష్ వంశరాజ్ ముఖ్య సలహాదారులుగా శెట్టి గోపాల్ యాదవ్ చుక్కల శంకర్ యాదవ్ ఉపాధ్యక్షులుగా కొసన మహేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా సుక్కల శ్రీశైలం యాదవ్ కార్యదర్శిగా శెట్టి అశోక్ యాదవ్ కోశాధికారిగా నోముల శ్రీశైలం యాదవ్ సహాయ కోశాధికారిగా మాటూరి శంకర్ గౌడ్ కోఆర్డినేటర్స్ గా కోట ఉపేందర్ మాదిగ మరియు ఏశబోయిన శ్రీకాంత్ యాదవ్ ప్రచార కార్యదర్శిగా తోటకూరి వెంకటేష్ యాదవ్ లను యూత్ అసోసియేషన్ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శెట్టి పవన్ యాదవ్ మాట్లాడుతూ యూత్ సభ్యులు నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని యూత్ అభివృద్ధిలో సభ్యులందరూ భాగస్తులు కావాలని తెలియజేస్తూ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు గౌరవ అధ్యక్షులు పబ్బాల రమేష్ వంశరాజ్ మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో యువకులకు ప్రజలకు సహాయపడే అనేక సేవా కార్యక్రమాలు అలాగే యువతను సరియైన దారిలో వెళ్లే విధంగా కార్యక్రమాలు చేపట్టి యూత్ అభివృద్ధిలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కే.టీ.ఆర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న హెచ్ ఎఫ్ నగర్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఘని, వారి టీమ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు, అందరూ కలిసి గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు( కె సి ఆర్) కుమారుడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కె టి ఆర్) పుట్టిన రోజు వేడుకలను ఘనం గా జరిపారు నగరం లో ఈ పుట్టిన రోజు వేడుకలను బంజారా హిల్స్ లోని తెలంగాణ భవన్లో ఘనం గా నిర్వహించారు నగరం లోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు అందరు వచ్చి వారిచే తెచ్చిన ప్రత్యేక కేక్ ను కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ తెలంగాణ భవన్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకలకు జూబ్లిహిల్స్ నియోజక వర్గం హబీబ్ ఫాతిమానగర్ ( హెచ్ ఎఫ్ నగర్) బస్తి అధ్యక్షుడి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ ఘని వారి కమిటీ సభ్యులు తో పాల్గొని ప్రత్యేకం గా తెచ్చిన కేక్ ను కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్య క్రమం లో అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఘనితో పాటు ఎం డి రావుఫ్ ( కమిటీ సభ్యులు), ఎం డి మౌలానా (కమిటీ సభ్యులు), ఎం డి ఫిరోజ్( కమిటీ సభ్యులు),ఎం డి ఇస్మాయిల్(కమిటీ సభ్యులు), ఎం డి మన్సూర్(కమిటీ సభ్యులు),ఎం డి మునావర్( కమిటీ సభ్యులు)ఎం డి గఫర్ (కమిటీ సభ్యులు) పాల్గొన్నారు.

## కె టి ఆర్ పుట్టిన రోజు వేడుకలను పిల్లల మధ్య జరిపిన కార్పొరేటర్ దేదీప్య విజయ రావు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



మాజీ ముఖ్య మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) కుమారుడు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) పుట్టిన రోజు (24/7/2025)సందర్భంగా జూబ్లిహిల్స్ నియోజకవర్గం వెంగల్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ రావు అద్వర్యంలో కెటిఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు డివిజన్‌లోని వీడియో గల్లిలోని అంగన్వాడీ స్కూలు వద్దకు వెంగల్ రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు తో వెళ్లి ప్రత్యేకంగా తెప్పించిన కేక్ ను పిల్లల మధ్య కట్ చేసి వారికి తినిపించి కెటిఆర్‌కి వినపడే. టట్లు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు పిల్లలకు చాక్లెట్స్,బిస్కెట్స్,పళ్ళు పంపిణీ చేసి, అంగన్వాడి స్కూల్ కి కావలసిన వంట సామాగ్రి (కుక్కర్,వంట పాత్రలు, ప్లేట్స్, గ్లాసెస్ లు) పంపిణీ చేసారు కార్పొరేటర్ దేదీప్య విజయ రావు.

## వెంకట గిరిలో అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న లంకాల దీపక్ రెడ్డి, దుళ్ళ ప్రేమ్ కుమార్


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



వెంకటగిరి (జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని)లోనీ శ్రీశ్రీశ్రీ, విజయ కనకదుర్గ పోచమ్మ అమ్మవారికి శ్రీ పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కమిటీ సభ్యుల సమక్షం లో ఘనంగా జరిపారు వెంకటగిరి పురవీధుల్లో గుండా ఈ కార్యక్రమం కొనసాగింది ఈ కార్య క్రమానికి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి , హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సెక్రటరీ దూళ్ళ ప్రేమ్ కుమార్ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమం లో జూబ్లిహిల్స్ నియోజక వర్గ అసెంబ్లీ సీనియర్ నాయకులు ( భారతీయ జనతా పార్టీ) బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, పెద్దమ్మ తల్లి యూత్ ఆర్గనైజర్ నిఖిల్, వినయ్, తదితరులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సి ఐ వెంకటేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు బందోబస్తు ఏర్పాటు చేశారు తొట్టెల ఊరేగింపు కార్య క్రమం లో మహిళలు పాల్గొని అమ్మవారి కి హారతులు పట్టారు యువత అధిక సంఖ్యలో పాల్గొనీ పోతు రాజుల తో కోరడా దెబ్బలు తిని, వారితో భక్తి భావం తో నృత్యం చేసి అమ్మవారి దీవెనలు పొందారు కమిటీ సభ్యులు వచ్చిన అతిధులందరికీ శాలువాతో ఘనంగా సన్మానించారు

## కెటిఆర్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మాగంటి వజ్రనాద్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



మాజీ ముఖ్య మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ( కె సి ఆర్) కుమారుడు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కె టి ఆర్) పుట్టిన రోజు (24/ జూలై /2025) సందర్భంగా గురువారం ఎర్రవల్లి ఫాం హౌస్ కి వెళ్లి కె టి ఆర్ ను కలిసి పూల బొకే ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాగంటి వజ్రనాథ్ (జూబ్లీహిల్స్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, దివంగత మాగంటి గోపినాథ్ అన్న). ఈ కార్య క్రమం అనంతరంమాజి ముఖ్య మంత్రి కె సి ఆర్ ను మాగంటి వజ్రనాద్ కలిసినట్టు సమాచారం, రాబోయే రోజుల్లో జరగనున్న జూబ్లిహిల్స్ నియోజక వర్గ ఉప ఎన్నిక గురించిన చర్చ వారి ఇద్దరి ( కె సి ఆర్, మాగంటి వజ్రనాథ్)మధ్య జరిగిందని విశ్వసనీయవర్గాల వర్గాల ద్వారా సమాచారం..ఈ కార్య క్రమం లో మాగంటి వజ్రనాథ్ తో పాటు జూబ్లిహిల్స్ నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు తో పాటు నాయకులు ,కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

